క్లుప్తంగా

ఎల్లమ్మ నాటిక ప్రదర్శన

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) నాలుగు రోజులుగా నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ నాటకం సోమవారం ముగిసింది. గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు గొల్లి వైభవ్ యాదవ్, షేక్ సల్మాన్ జ్ఞాపకార్థం శ్రీరేణుక ఎల్లమ్మ నాటక బృందం సభ్యులు నాటిక ప్రదర్శించారు. కళాకారుల వేషధారణాలు ఆకట్టుకున్నాయి. గురువులు రుద్ర గంగయ్య, పిట్ల రమేశ్, పాత్రధారులు కిష్టయ్య, మధు, నగేశ్, శేఖర్, దత్తు, రాజన్న పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ.. ఈనెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కాంబ్లే బాలాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట సభ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి రాంప్రసాద్, కాంబ్లే బాల్‌రాజ్, మాధవ్, రొడ్డ నర్సయ్య, అందారే సాహెబ్ రావ్, ప్రహ్లాద్ పాల్గొన్నారు.

నాయక్ పోడ్ సేవా సంఘం అధ్యక్షుడిగా భీముడు



భీముడిని సన్మానిస్తున్న నాయకులు

ఎదులాపురం: ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా జనగా భీముడుని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ మాట్లాడారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. శంకర్, సారథి కొమ్ము రవికుమార్, గంగాధర్, పురుషోత్తం, అమృత్, రమేశ్, సంతోష్, దశరథ్, గణేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దినోత్సవంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న గాడేకర్ పరశురాం

ఎదులాపురం: లాహుజీ రఘోజి సాల్వే జయంతిని రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దినోత్సవంగా ప్రకటించాలని మాంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు గాడేకర్ పరశురాం కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో లాహుజీ సాల్వే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. నవంబర్ 14న రాష్ట్రీయ స్వాతంత్ర్య సంకల్ప దివస్‌గా ప్రకటించి, ఆయన చేసిన సేవలకు నివాళులర్పించాలని కోరారు.

కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

ఖానాపూర్: మండలంలోని పాతఎల్లాపూర్ జెడ్పీఎస్ఎస్‌లో సోమవారం విద్యార్థినులకు ఉచితంగా కరాటే శిక్షణ తరగతులను హెచ్ఎం రమాదేవి ప్రారంభించారు. కరాటే సాధనతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని.. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే శిక్షకుడు మనోహర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

'కార్మికుల్ని మోసం చేస్తున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న సురేశ్

ఖానాపూర్: రెండేళ్లుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను మోసం చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. సోమవారం పట్టణంలో మధ్యాహ్న భోజన కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని పాఠశాలల్లో కార్మికులు అప్పులు చేసి భోజనం వండిపెడితే ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని వాపోయారు. కార్మికులు రాధ, లక్ష్మి, విజయ, భీంబాయి, జంగుబాయి, మమత తదితరులు ఉన్నారు.

నష్టాల బాటలో రైతులు

- పత్తికి దక్కని గిట్టుబాటు ధర
- ఈఏడాది తగ్గిన దిగుబడి
- దిక్కుతోచని స్థితిలో రైతులు



పత్తి చేనును చూపిస్తున్న రైతులు

తాంసి: జిల్లాలోని ప్రజలు అధికంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. అలాగే పత్తి పంటను సాగు చేస్తారు. సరైన సాగునీటి వసతి లేక వర్షాలపై ఆధారపడాల్సి వస్తుంది. సకాలంలో వర్షాలు కురవక, విత్తనాలు మొలవక, ఎదగ లేక పత్తి దిగుబడిపై ప్రభావం పడుతోంది. దీంతో రైతులు ప్రతీ ఏడాది ఆర్థికంగా నష్టపోతున్నారు. అప్పుల ఊబిలో కురుకుపోతున్నారు. ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పత్తి జూలైలో కురిసిన వర్షాలకు దెబ్బతినడం, మళ్లీ వర్షాలు ముఖం చాటేయడంతో పత్తి పూర్తిగా దెబ్బతింది. పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి నెలకొంది. పెరిగిన ఎరువు ధరలు, కూలీల కొరతతో పాటు సబ్సిడీలు సైతం ఎత్తివేయడం, గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పొన్నారి గ్రామంలో సాక్షి విజిట్ చేసింది. రైతులతో మాట్లాడి వారి సమస్యలు, గిట్టుబాటు ధర, ఎరువులు, కొనుగోళ్ల గురించి అడిగి తెలుసుకుంది.

రుణమాఫీ చేయాలి



ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలి. ఈఏడాది కాలం కలిసి రాక పత్తిపంట దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కనీసం పెట్టుబడికి పెట్టిన డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదు. నాలుగేళ్ల నుంచి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నాం. రైతుల ఖాతాల్లో జమ చేస్తే మేలు జరిగే అవకాశం ఉంది.

– అందే గంగన్న, రైతు, పొన్నారి

ప్రభుత్వం ఆదుకోవాలి



కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. వారికి కూడా పథకాలు వర్తింపజేయాలి. ఎలాంటి లబ్ధి పొందలేక ఆర్థికంగా చితికిపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, పథకాలను వర్తించేలా దృష్టి సారించాలి. సబ్సిడీపై ఎరువుల, విత్తనాలు అందించాలి.

– షేక్ అబుల్, కౌలు రైతు, పొన్నారి

ఉద్యోగం లేక వ్యవసాయం చేస్తున్న



డిగ్రీ వరకు చదివినా ఎలాంటి ఉద్యోగం రాలేదు. దీంతో గత ఐదేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాను. ఈసారి పత్తి దిగుబడులు అంతంత మాత్రమే ఉండడంతో దిగులు చెందుతున్నాం. పూర్తిగా సబ్సిడీ పథకాలను ఎత్తివేయడం, గిట్టుబాటు ధరలు లేక రైతులపై ఆర్థికంగా భారం పడుతుంది.

– మలపతి శంకర్, యువరైతు, పొన్నారి

ఎరువుల ధరలు తగ్గించాలి



విత్తనాలు, రసాయనిక ఎరువుల ధరలను తగ్గించాలి. ధరలు విపరీతంగా పెరగడంతో రైతులకు పెట్టుబడి భారం పెరుగుతోంది. పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర మాత్రం పెరగడం లేదు. పత్తికి సరైన మద్దతు ధర లభించడం లేదు. దీంతో నష్టపోవాల్సి వస్తోంది.

– సిరిగిరి లక్ష్మీపతి, రైతు, పొన్నారి

ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు



జిల్లాలో ప్రధానంగా పత్తి పండిస్తారు. అయితే అధిక వర్షాలతో పంట దెబ్బతింటే రైతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కనీసం నష్టపరిహారం ఇవ్వడం లేదు. పత్తిని విక్రయించిన తరువాత ధర పెంచడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గిట్టుబాటు ధర దక్కేలా అధికార యంత్రాంగం, ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

– ద్యాగం రాకేశ్, రైతు, పొన్నారి

సబ్సిడీ పథకాలు కొనసాగించాలి



గతంలో ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు, పరికరాలపై సబ్సిడీ అందించేవారు. ఈ పథకాన్ని నిలిపి వేయడంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. కూలీలు దొరకక ఇతర ప్రాంతాల నుంచి అధిక రేట్లు ఇచ్చి పనులు చేయిస్తున్నాం. రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా.. ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదు.

– రాజేశ్వర్, రైతు, పొన్నారి

'రైతుబంధు'తో ఊరట



పంట పెట్టుబడి సాయం కింద అందిస్తున్న రైతుబంధుతో కొంత ఊరట లభిస్తోంది. పత్తి సాగులో రైతులు అధికంగా పెట్టుబడి అవుతోంది. రాయితీపై ఎరువులు, మందులు అందించాలి. చెరువులు, చెక్‌డ్యాంలు మరిన్ని నిర్మించాలి. పత్తికి బోనస్ ప్రకటిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుంది.

– గడుగు గంగన్న, రైతు, పొన్నారి

గమ్యం యాప్‌పై అవగాహన

కుంటాల: ఆర్టీసీ ప్రయాణికులు ఇబ్బంది పడకుండా బస్సుల వివరాలు తెలుసుకునేందుకు గమ్యం యాప్ రూపొందించినట్లు వి లేజ్ బస్ ఆఫీసర్ గుద్దేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో టీఎస్ఆర్టీసీ రూపొందించిన గమ్యం యాప్‌పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. తమ స్మార్ట్‌ఫోన్‌లో గమ్యం యాప్ డౌన్‌లోడ్ చేసుకొని బస్సులు ఎక్కడున్నాయో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. శుభకార్యాలకు, తీర్థయాత్రలకు వెళ్లేందుకు బస్సులను అద్దెకు ఇస్తున్నామని.. అవసరం ఉన్నవారు ఆర్టీసీ అధికారులను సంప్రదించాలని వెల్లడించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా లైసెన్సు ఉండాలి



తనిఖీలు చేస్తున్న ఎస్సై రాజు

కడెం: టపాసుల వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కల్గి ఉండాలని ఎస్సై రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు టపాసుల దుకాణాలను ఎస్సై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ఇందులో సిబ్బంది వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కడెం: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్సై భీంరావు అన్నారు. సోమవారం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ధ్రువపత్రాలను కల్గి ఉండాలని సూచించారు. అపరిచితులు ఫోన్ చేస్తే ఓటీపీ, బ్యాంక్ వివరాలను చెప్పవద్దని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రజల అభివృద్ధి

- ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్‌తోనే ప్రజల అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉచిత గ్యాస్ అని చెప్పి రూ. 1200 ధర పెంచిన బీజేపీని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆదిలాబాద్‌టౌన్: ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్ ఖాన్, ఫైజుల్లా ఖాన్‌లు ఆదివారం గులాబీ గూటికి చేరారు. పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..

కై లాస్‌నగర్: సీఎం కేసీఆర్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని హమాలివాడ, ఇందిరానగర్, భాగ్యనగర్ కాలనీల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు బీఆర్‌ఎస్ మానిఫెస్టో వివరించారు. వృద్ధులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గేడం సంజయ్, అశోక్ స్వామి, రామేశ్వర్, రాజు, మోబిన్, కొండ గణేష్, గోవర్ధన్, అలోక్, మతిన్, జహుర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రజక సంఘం సమావేశం

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో మంగళవారం రజక సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు ముల్కుల్‌వార్ సంతోశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. రజక సంఘ అడ్‌హక్ కమిటీ ఎన్నిక, జిల్లా, మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నికపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అశోక్, గంగాధర్ పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..



తాంసి(కె) సమీపంలో గుంతలమయంగా రోడ్డు

- అధ్వానంగా తాంసి(కె), గొల్లఘాట్ రోడ్డు
- ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

తాంసి: భీంపూర్ మండలంలోని తాంసి(కె), గొల్ల ఘాట్ గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. పిప్పల్‌కోటి ఎక్స్ రోడ్డు నుంచి తాంసి(కె) వరకు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం మరమ్మతులు చేపట్టే వారే కరువయ్యారు. బీటీరోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పూర్తిగా దెబ్బతిందని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఆరు కిలోమీటర్ల ప్రయాణానికి అరగంట..

పిప్పల్‌కోటి ఎక్స్ రోడ్డు నుంచి తాంసి(కె) వరకు చేరుకోవాలంటే అరగంట పైనే సమయం పడుతుంది. పిప్పల్‌కోటి నుంచి తాంసి(కె) వరకు కేవలం ఆరు కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు గుంతలుగా మారి కంకర తేలడంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయలంటేనే జంకుతున్నారు. అత్యవసర సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. గుంతలుగా మారిన రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లు నడవడంతో పూర్తిగా దెబ్బతింది.

నిత్యం ఇబ్బందులు..

పిప్పల్‌కోటి నుంచి తాంసి(కె) గ్రామం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. తాంసి(కె), గొల్లఘాట్, పిప్పల్‌కోటి గ్రామాల ప్రజల నిత్యం అవస్థలు పడుతూ.. తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. రోడ్డు మొత్తం గుంతలుగా మారడంతో ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మించాలి



పిప్పల్‌కోటి నుంచి తాంసి(కె) వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించాం. గుంతలుగా మారిన రోడ్డుపై ప్రయాణం చేస్తే వాహనాలు అదుపు తప్పుతున్నాయి. అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మించాలి.

– ఆకాష్ వైద్య, తాంసి(కె)

ఇబ్బంది పడుతున్నాం



మా గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గుంతలుగా మారిన రోడ్డుపై వర్షపునీరు చేరడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక అత్యవసర పరిస్థితుల్లో ఇక అంతే సంగతి. అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు చేయించాలి.

– అరవింద్, తాంసి(కె)

వన్నెల అశోక్‌ను మార్చితే ఊరుకోం

- బీఫాం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్



ఇచ్చోడ: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



నేరడిగొండ: మాట్లాడుతున్న ఎరడ్ల చంద్రశేఖర్

నేరడిగొండ: కాంగ్రెస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి వన్నెల అశోక్‌ను మార్చితే ఊరుకోమని మండల కన్వీనర్ ఎరడ్ల చంద్రశేఖర్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడు టికెట్ మార్చాలని కొందరు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఎవరికీ టికెట్ వచ్చిన పని చేస్తామన్న నాయకులు ఇప్పుడు ఇలా వ్యవహరించడం సరి కాదన్నారు. సమావేశంలో కుమారి ఉప సర్పంచ్ గడ్డం నరేశ్‌రెడ్డి, బుక రాములు, సిరికొండ సుదర్శన్, మదన్, సోనేరావు, అడెల్లు, శంకర్, ఫైజాన్ పాల్గొన్నారు.

ముకుమ్మడి రాజీనామా చేస్తాం

సిరికొండ: కాంగ్రెస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చితే ముకుమ్మడి రాజీనామా చేస్తామని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశం పాల్గొని మాట్లాడారు. వన్నెల అశోక్‌ను మార్చుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంచం లక్ష్మణ్, షేక్ హీమామ్, రంజాన్, సతీష్, నర్సయ్య పాల్గొన్నారు.

తలమడుగు: వన్నెల అశోక్‌కు బీఫాం కాకుండా అడ్డుకుంటే కాంగ్రెస్ ఏ అభ్యర్థిని గ్రామాలకు రానివ్వమని మండల ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు కుమ్ర జ్ఞానేశ్వర్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్‌ను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ కల్యాణం రాజేశ్వర్, వెంకట్ యాదవ్, జ్ఞానేశ్వర్, జైతు పటేల్, శ్రీనివాస్, దేవరావు పాల్గొన్నారు.

బోథ్: కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్‌ను మారుస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆదివాసీ నాయక్‌పోడ్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం వారు మాట్లాడుతూ.. అప్పుడు టికెట్ ఇచ్చి ఇప్పుడు మా రుస్తా అంటే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో సాయన్న, రామెల్లి శ్రీనివాస్, పడిగెల వీరయ్య, నల్లాల గంగయ్య, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్‌ను మారిస్తే రాజీనామా చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి లచ్చన్న అన్నారు. సోమవారం సిరిచెల్మలో మాట్లాడారు. ఆదివాసీ తెగకు చెందిన వన్నెల అశోక్ మార్చవద్దన్నారు. ఆయనను గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో లక్కం రాజేశ్వర్, గాసోద్దిన్, గోవర్ధన్‌గౌడ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి అశోక్‌ను మార్చితే రాజీనామా చేస్తామని మండల కన్వీనర్ సంతోశ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అశోక్‌కే పార్టీ బీఫాం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు చిన్నరాంరెడ్డి, వినోద్ రెడ్డి, లక్ష్మీపతి, రతన్, వామన్, కిషన్, రాజేశ్వర్ పాల్గొన్నారు. మార్కగూడలో సమావేశం నిర్వహించారు. ఇతర కులాలకు టికెట్ కేటాయిస్తే ఊరుకునేది లేదన్నారు. నాయకులు సోమేశ్వర్, కాంతారావు, దత్తు, బాబురావు, స్వామి పాల్గొన్నారు.

అశోక్‌కు బీఫాం ఇవ్వాలి

గుడిహత్నూర్: బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి వన్నెల అశోక్‌కు బీఫాం ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బోథ్ అభ్యర్థిని మారుస్తున్నట్లు కొందమంది ప్రచారం చేసి, కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో అంకతి రవీందర్, బాలాజీ సోంటక్కే, తొడసం లక్ష్మణ్, మాన్కాపూర్ ఉప సర్పంచ్ రాందాస్, ఉర్వ రోహిదాస్, గంగూ పటేల్, కాత్లే రాందాస్, కొల్లూరి వినోద్, ససానే మాధవ్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



బతుకమ్మలతో విద్యార్థినులు

తాంసి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో విద్యార్థినులు అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం కళాశాల ఆవరణలో ఆడిపాడారు. బతుకమ్మ పాటలకు కోలాటాలు వేసి అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.